సూర్య
చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లా
శుక్రవారం | 26 జనవరి 2024 | పేజీలు 8

# సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన బొజ్జల సుధీర్ రెడ్డి






**రేణిగుంట మేజర్ న్యూస్:** సూర్య కథనానికి స్పందించిన శ్రీ కాళహస్తి టీడీపి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి. బుధవారం సూర్య పత్రికలో వచ్చిన "వైకాపా చోటా నేత... భారీగా భూముల మేత. " అనే కథనానికి స్పందిస్తూ వాస్తవ కథనాలు వెలుగులోకి తెచ్చినందుకు అభినందిస్తున్నాను అని ఆయన వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతూ పత్రికలో వచ్చినప్పటికి సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ గాని ఆర్డీవో కానీ మండల రెవెన్యూ అధికారులు కానీ ఇప్పటికి స్పందించకపోవడం చాలా దారుణమని మొన్న స్వయంగా సంబంధిత అధికారులకు తెలియపరచినప్పటికీ ఇప్పటివరకు కూడా స్పందించకపోవడం దారుణమని ఇలాంటి భూ ఆక్రమణదారుల దగ్గర అమాయక ప్రజల ఇళ్ళ స్థలాల కొని మోసపోకుడదు అని ప్రతి ఒక్క పేదవాడికి తెలియజేస్తున్నా అని ఆయన సమజిక మాద్యమాల ద్వారా ఒక వీడియో విడుదల చేసారు.

### ప్రతి పౌరుడు నిష్పక్షపాతంగా

## ఓటు హక్కు ను వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్**

చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్
ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడు నిష్పక్ష పాతంగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్క రించుకొని చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఐ.కరుణ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో



జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

## గణతంత్ర వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

**- కవాతు రిహార్సల్స్‌ను తిలకించిన జిల్లా ఎస్పీ**
**- అత్యద్భుతరీతిలో గణతంత్ర వేడుకలు సాగాలి**
**- జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి**

తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్
పోలీస్ పెరేడ్ మైదానంలో 26 శుక్రవారం చేపట్టనున్న గణతంత్ర వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టారు. వేడుక సందర్భంగా ముందస్తు మైదానంలో చేపట్టిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి హాజరై రీహసల్స్ పర్యవేక్షిస్తూ తిలకించారు. జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి జాతీయ పతాకము ఎగురవేసి జెండా వందనం సమర్పించారు.

మిగతా 2లో



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ పరమేశ్వర రెడ్డి

### ఓటర్ల దినోత్సవం సందర్భంగా

## వృద్ధులకు సన్మానం...

వివరాలు 2లో



సన్మానిస్తున్న దృశ్యం

### టీడీపీ విజయమే

## లక్ష్యం

**- టీడీపీలోనే బీసీలకు సముచిత స్థానం**
**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



మాట్లాడుతున్న కంచర్ల శ్రీనివాస్

**కుప్పం, మేజర్‌న్యూస్**

తెలుగుదేశం పార్టీలోనే బీసీలకు రాజకీ యంగా సముచిత స్థానం కల్పించడంతోపాటు బీసీల అభ్యున్నతికి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశారని,,, టిడిపి కుప్పం ఇంచార్జ్ మునిరత్నం,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం మండలం ఎ న్ కొత్తపల్లి గ్రామంలో జయహో బిసి కార్య క్రమాన్ని నిర్వహించారు. వైసీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత బీసీల సంక్షేమానికి ఒక్కటంటే ఒక్క కార్యక్రమం కూడా చేపట్టలేదని, సీఎం జగన్ బీసీలను నమ్మించి మోసం చేశారని రానున్న ఎన్నికల్లో బీసీలు టిడిపికి మద్దతుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.బీసీలు అందరూ ఏకమై టీడీపీ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు .టీడీపీ హయాంలోనే బీసీలకు ఎన్నో పదవులు దక్కాయని, బీసీల సంక్షేమానికి పార్టీ ఎంతో కృషి చేసిందని వివరించారు. కుప్పం టీడీపీ ఇంఛార్జి పి.ఎస్.మునిర త్నం,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి

మిగతా 2లో

## జగనన్నకు ఓట్లు వేస్తే ప్రజలు గెలుస్తారు

**- చంద్రబాబుకు సంక్షేమ పథకాలు అంటే గిట్టదు**
**- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి**

మిగతా 2లో



మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నకు మళ్లీ ఓట్లు వేసి ముఖ్యమంత్రిని చేసుకోవాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పిలుపునిచ్చారు. జగనన్నకు ఓట్లు వేస్తే పేద ప్రజలు గెలుస్తారని, చంద్రబాబుకు ఓట్లు వేస్తే పేదలు ఓడిపోతారన్నారు. స్థానిక రైల్వేకాలనీ, బైరాగిపట్టెడ, ఖాదీకాలనీ ప్రాంత సచివాలయాల్లో గురువారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమాల్లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. మంచి చేస్తున్న జగనన్నకు ఓట్లు వేయాలని, పేదలకు మంచి చేయాలని జగనన్న తపిస్తున్నారన్నారు.

### ఘనంగా పర్యాటక దినోత్సవ వేడుకలు

వివరాలు 4లో

### మెగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలి : గాజుల

వివరాలు 3లో

### ఆధునిక వసతులతో.. ఒకే చోట ప్రభుత్వ భవనాల సముదాయం

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

వివరాలు 8లో




# సత్ఫలితాలుస్తున్న మొబైల్ హంట్



స్వాదీనం చేసుకున్న మొబైల్స్‌ను చూపుతున్న ఎస్పీ

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** మెరుగైన నైపుణ్యాభివృద్ధి కలిగిన సైబర్ ల్యాబ్ నిపుణులు చేపడుతున్న మొబైల్ హంట్ ద్వారా ఫోన్ బాధితులకు న్యాయం జరుగుతూ సత్ఫలితాలు ఇచ్చిందని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తెలిపారు. వివిధ ప్రాంతాలలో తమ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులకు సమాచారం ఇచ్చి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి వివరాలు తెలియజేశారు. తమ వినియోగిస్తారు మొబైల్ ని పోగొట్టు కున్న బాధితులకు తిరిగి వారికి అందజేయడం ఆనందంగా ఉందన్నారు. మెరుగైన నైపుణ్యాభివృద్ధి కలిగిన సైబర్ ల్యాబ్ నిపుణులు మొబైల్ హంట్ నెంబర్ కు 9490617873 వచ్చిన ఫిర్యాదులను వెంటనే

### యాప్ ద్వారా 72 లక్షల మొబైల్ ఫోన్లు రికవరీ బాధితులకు ఫోన్లు అందజేసిన ఎస్పి

దర్యాప్తు చేసి సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు అండగా నిలిచారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు 7 విడతలుగా రూ. 4,01,40,000/- ల విలువ గల 2,230 సెల్ ఫోన్ లను రికవరీ చేసి పోగొట్టుకున్న బాధితులకు జిల్లా ఎస్పీ అందజేశారు. ఇందులో భాగంగా 8వ విడతలో గత నెల రోజుల వ్యవధిలోనే సుమారు రూ.72,00,000/- ల విలువ గల 400 మొబైల్ ఫోన్ల రికవరీ చేసి బాధితులకు అందజేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8 విడతలలో సుమారు రూ.4,73,40,000/- ల విలువ గల 2,630 సెల్ ఫోన్ లను రికవరీ చేసి సెల్ ఫోన్లు రికవరీ చేశామన్నారు. రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలతో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ సి.ఐ. ఓ.రామచంద్ర రెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పోగొట్టుకున్న మొబైల్స్‌ను రికవరీ చేసి భాదితులకు అందజేస్తున్నామన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం మొబైల్ హంట్ యాప్, సీఐఈఆర్ పోర్టల్ సేవలు గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని, దీనితోపాటు తమ వంతుగా మీడియా ప్రచారానికి సహకరించాలని కోరారు. ఈ యాప్ లను జిల్లా ప్రజలే కాకుండా నగరానికి వచ్చే యాత్రికులు కూడా మొబైల్ హంట్, సిఐఈఆర్


సెల్‌ఫోన్‌లను అందచేస్తున్న ఎస్పీ

పోర్టల్ ను సద్వినియోగంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ రికవరీలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ సిఐ రామచంద్రారెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను ట్రేస్ చేసి రికవరీలో కష్టపడి పని చేసిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రామచంద్రారెడ్డి సైబర్ క్రైమ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు అడ్మిన్ వెంకట్రావు, లా అండ్ ఆర్డర్ కులశేఖర్, సైబర్ సెల్ సిఐ రామచంద్ర రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

### జగనన్నకు ఓట్లు వేస్తే ప్రజలు గెలుస్తారు

రానున్న ఎన్నికలు పేదలకు చంద్రబాబు కి మధ్య జరుగుతున్న యుద్ధమన్నారు. ఒక వేళ చంద్రబాబుకు ఓట్లు వేస్తే మీరు ఓడిపోతారన్నారు. చంద్రబాబు ఓడిపోతేనే పేదలు గెలుస్తారని, మీరు గెలవాలనుకుంటే జగనన్నను గెలిపించాలని పిలుపునిచ్చారు

. తిరుపతిలోనే పేదలకు జగనన్న 1700 కోట్ల రూపాయలు నేరుగా వారివారి బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేశారని తెలిపారు. ఒక్కొక్క డివిజన్ లో కనీసం 20 కోట్ల రూపాయల నుంచి 40 కోట్ల రూపాయల వరకూ జమ చేశారని తెలిపారు. చంద్రబాబు తిరుపతి మొత్తానికి కూడా 70 కోట్ల రూపాయలు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. పేదలకు చంద్రబాబు ఏరోజూ మంచి చేసిన వ్యక్తి కాదని, జగనన్న ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల నలభై వేల కోట్ల రూపాయలు జమ చేశారని వెల్లడించారు. పేదలకు మంచి చేయాలన్నది జగనన్న లక్ష్యమని, ధనికులకు మంచి చేయాలన్నది చంద్రబాబు ఆశ అని గుర్తు చేశారు. జగనన్న చొరవతో దేశంలోనే తిరుపతి నగరం ఆదర్శ నగరంగా తీర్చిదిద్దామని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి సీని యర్ నాయకులు దొడారెడ్డి సిద్ధారెడ్డి, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసు యాదవ్, కార్పొరేటర్లు దూది కుమారి, తాళ్లూరి రత్నకుమారి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ పోలిరెడ్డి నాగిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, వైయస్సార్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నల్లాని బాబు, తాళ్లూరి ప్రసాదు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు కీలక పదవి.

**కుప్పం,మేజర్ న్యూస్:**ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ ల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎంపిక అయిన ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు డా.కంచర్ల శ్రీకాంత్..కు కీలక పదవి దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికల లో నా మీద నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ అసోసియేషన్ నందు 300 పై చిలుకు కాలేజీలు సభ్యత్వం కలిగి ఉన్నాయని తెలిపారు.ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్య ప్రమాణాలు మరియు విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించడం లో సూచనలు సల హాలు అందిస్తోంది అని , మరియు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్య సమస్యల మీద కూడా ప్రభుత్వంతో సమన్వయ కర్తగా అసోసియేషన్ ఉంటుంది అని తెలిపారు.ఈ పదవి ద్వారా తన మీద మరింత బాధ్యత పెరిగిందని అందరి సలహాలు సూచనలతో ఆంధ్ర ప్రదేశ్ నందు ఇంజనీరింగ్ విద్య వృద్ధికి కృషి చేస్తా అని తెలిపారు.

# టీడీపీ విజయమే లక్ష్యం

మొదటిపేజీతరువాయి....



శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, వైద్యం శాంతారం, కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జే.ఎం.సి. మురళి, ఈశ్వర్, పార్థ సారథి, మాజీ ఎంపీపీ సాంబశివం మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీసీల వెన్ను విరుస్తున్న వైసిపి:** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం బీసీల వెన్ను విరుస్తోందని, ప్రశ్నిస్తే బీసీ నేతల ఆస్తులు విధ్వంశానికి పాల్పడుతూ అరాచకం సష్టిస్తోందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జే.ఎం.సి. మురళి అన్నారు.రాష్ట్రంలో 74 మంది బీసీ నేతల్ని క్రూరంగా జగన్ రెడ్డి ముఠా హతమార్చిందని, 5 వేల మంది బీసీలపై దాడులు అక్రమ కేసులు బనాయించిందన్నారు. రాష్ట్రంలో రూ.75,7600 కోట్లు, బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, ఆదరణ లాంటి 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలను రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 16800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారని, 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా చేశారని వారు తెలిపారు.టీడీపీ ప్రభుత్వం మాత్రమే బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తుందని, ప్రజలు ఆలోచించాలని, వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలనీ వారు కోరారు.

**టీడీపీ విజయమే లక్ష్యం...టీడీపీతోనే బీసీలకు న్యాయం** :రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు గెలుపు ధీమా ఉండకూడదన్నారు. పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. బీసీలకు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు. గ్రామాల్లో వైసీపీ నాయకులు నమోదు చేయించిన దొంగ ఓట్లను వెలికితీయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పేర్లు మార్చి ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తోంద న్నారు. కార్పొరేషన్ల పేరుతో వైసీపీ నాయకులకు పదవులు ఇచ్చారే తప్ప, బీసీలను గుర్తించలేదని విమర్శించారు. అలాంటి వ్యక్తి మనకు ముఖ్య మంత్రిగా ఉండడం బాధాకరమన్నారు.

**రెడ్ల రాజ్యంలో బీసీలకు అన్యాయం:** రాష్ట్రంలో సాగుతున్న రెడ్డి రాజ్య పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందని కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జే.ఎం.సి. మురళి అన్నారు.మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో బీసీలకు 34 నుంచి 24 శాతానికి రిజర్వేషన్ తగ్గించి బీసీలకు మోసం చేశారని విమర్శించారు. అన్ని ముఖ్యమైన పదవుల్లో రెడ్డిలను నియమించి జగన్ రెడ్డి బీసీ కులాల కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.టీడీపీ హయాంలో బీసీలకు తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు పలు ఉన్నత పదవుల్లో వారినే నియమిం చారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు.




మొదటిపేజీతరువాయి....

### ప్రతి పౌరుడు నిష్పక్షపాతంగా ఓటు హక్కు ను వినియోగించుకోవాలి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులందరూ వినియోగించుకోవాలనన్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటు హక్కు అని యువతీ యువకులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మీ తల్లిదండ్రులు తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా అవగాహన పెంచాలని మన ఇంట్లో ఓటు హక్కు ను కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలిపారు.అనంతరంజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు. బ్రిటిష్ వారి నుండి మనం స్వాతంత్రం పొందిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం నుండి మనం పొందిన హక్కుల్లో ముఖ్యమైనది ఓటు హక్కు అని దీనిని మరొకరికి మార్చడానికి మన తరఫున ఇంకొకరు ఓటు వేయడానికి హక్కు లేదన్నారు. ఓటు హక్కు మన ప్రాథమిక హకుల్లో ఒక భాగమని దీనికి భంగం కలిగినచో సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించవచ్చునన్నారు.జాతీయ క్రీడాకారుడు జిల్లా ఐకాన్ తులసి రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఆయుధమని కావున ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలన్నారు. జాతీయ బ్యాట్మెంటన్ క్రీడాకారిణి గుల్జార్ మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఓటరు నమోదులో విశేష కృషి సల్పిన నగరి ఈ ఆర్ ఓ సుజన, చిత్తూరు, కార్వేటినగరం ఎ ఈ ఆర్ ఓ లు అరుణ, రవి లను సూపర్వైజర్లు, బిఎల్ఓ లు, కంప్యూటర్ ఆపరేటర్లకు అవార్డులను అతిథుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజెన్ లకు సన్మానం చేయడంతో పాటు యువ ఓటర్లుగా నమోదు చేసుకున్న వారికి ఏపీ కార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి తులసి, ఆర్డిఓ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణ, చిత్తూరు తహసిల్దారు మురళీమోహన్ సంబంధిత అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గణతంత్ర వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు



అనంతరం పెరేడ్ కమాండర్ గా వ్యవహరించిన శిక్షణ అధికారి పాటిల్ దేవరాజ్ మనీష్ అతిథికి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, జిల్లా ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో అధిష్టించి, కవాతులో ఉన్న బలగాలను పరిశీలించారు. అనంతరం డాగ్స్ క్వాడ్ విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాల రిహార్సల్స్ చేపట్టారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, ప్రముఖులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కవాతు అనంతరం నిర్వహించే శకటాల ప్రదర్శనలు ఒక క్రమ పద్ధతిలో జరిగే విధంగా ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, లక్ష్మీ నారాయణ రెడ్డి సాయుధ దళం, డిఎస్పి లు రవీంద్రారెడ్డి ఏఆర్, చంద్రశేఖర్ ఏఆర్, చిరంజీవి హెూంగార్డ్స్, ఆర్ఐలు రెడ్డప్ప రెడ్డి, చలపతి, నాగభూషణం, శ్రీనివాసులు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఓటర్ల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు సన్మానం...

మంగళం మేజర్ న్యూస్...14 వ ఓటర్ల జాతీయ దినోత్సవం సందర్భంగా తిరుపతి రూరల్ మంగళం తిరుమలనగర్ పంచాయతీ నందు బుధవారం పంచాయతీ పరిధిలోని ఓటర్లకు ఓటు విలువ యొక్క ప్రాధాన్యత తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకొని, ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వయోవృద్ధులకు ఈ సందర్భంగా బిఎల్వోలు చే సన్మానం చేయించారు. ఈ కార్యక్రమంలో తిరుమల నగర్ పంచాయతీ వైయస్సార్ పార్టీ ఇన్చార్జి శివ శంకర్ రాజు, తిరుమల నగర్ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మొదలియార్ రమేష్, ఎంపీటీసీ శ్రవణ్ కుమార్, బిఎల్వోలు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వరస్వామిదేవస్థానంలో గురుదక్షిణామూర్తి అభిషేకం


స్వామివారిని అలంకరించిన దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సందర్భంగా శ్రీ మేధా గురు దక్షిణామూర్తి స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు దేవస్థానం అధికారులు, దేవస్థానం ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

### బర్డ్ కు రూ.11 లక్షలు విరాళం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్‌స్ట్రక్షన్ సంస్థ బర్డ్ ఆస్పత్రికి 11 లక్షలు విరాళం చేశారు.ఈ మేరకు గురువారం విరాళం డిడిని సంస్థ ప్రతినిధి తిరుపతికి చెందిన వై రాఘవేంద్ర శ్రీపద్మావతి అతిథి గృహంలో జేఈవో సదా భార్గవికి విరాళాన్ని అందించారు.

**కోదండరామ స్వామి ఆలయంలో కళ్యాణోత్సవం:**
**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** కార్వేటినగరం పంచాయితీ బౌండు వీధిలో వెలసిన హనుమాన్ లక్ష్మణ సీత సమేత కోదండ రాం స్వామి ఆలయంలో ఉదయం మూల వంకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయం వద్ద సత్యనారాయణ వ్రతం, వేద పండితులు మంత్రోచ్చారణ అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవం నిర్వహించిన దంపతులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముత్తు ముని స్వామి రెడ్డి, ప్రభావతి, తనుజ ,శ్రీధర్, దేవా రెడ్డి, లలిత, చంద్రారెడ్డి,పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం : ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**మండలంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలు, ఎంపీడీవో, ఎమ్మార్వో , విద్యాశాఖ అధికారులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కార్యాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటింగ్ విధానాన్ని మాక్ పోల్ నిర్వహించి విశదీకరించారు. భారత రాజ్యాంగం దేశ పౌరులుకు ఇచ్చిన ఓటు హక్కుతో పాలకులను నిర్దేశించవచ్చని ప్రిన్సిపాల్ చెప్పారు. ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం వయోజనులు భాధ్యతని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, విద్యార్థుల చేత ఓటును దుర్వినియోగం చేసుకోకుండా, సక్రమంగా వినియోగించుకుని, నిస్వార్ధ పాలకులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల నుంచి ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్ రాజు, ఎంపీడీవో మోహన్ మురళి, విద్యాశాఖ అధికారులు విజయ్‌కుమార్,మనోజ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు కోటేశ్వ రరావు, కేశవులు, హేమారెడ్డి అరుణకుమారి, గాయత్రి దేవి, అధ్యాపకులు బాలసుబ్రమణ్యం ఆచారి, సీఎస్.లత, సుబ్బారావు, హరిబాబు, కార్తీక్, రాజశేఖర్, సరిత, విశ్వనాథం, జోగి ప్రసాద్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ టి యు మండల అధ్యక్షుడిగా దేవయ్య




**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**కార్వేటి నగరం ఎస్ టి యు మండల అధ్యక్షుడిగా దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా గురవయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ఎస్ టి యు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. మండల ఆర్థిక కార్యదర్శిగా కార్తికేయులు, సహాధ్యక్షులుగా అమర్నాథ్, వేణు ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, జగదీషన్ , నరసింహులు,యుగంధర్, శివాజీ, యశోద, రఘురామకృష్ణం రాజు, లక్ష్మీప్రసాద్, అదనపు ప్రధాన కార్యదర్శిగా నరేష్, దొరబాబు సెక్రటరీగా, రామ్మూర్తి, శ్రీనివాసులు, దాము, ఈశ్వరయ్య బలరాం వెంకటేష్, ఆర్థిక కమిటీ మెంబర్లుగా శివ సుబ్రహ్మణ్యం సరస్వతి, జిల్లా కార్యదర్శులుగా హేమచంద్ర రెడ్డి, ఆటుకూరు చంద్రశేఖర్, యువరాజు, వెంకటేష్ ,శాంతి సర్దార్, నాగేంద్ర రాజు, రంజిత్ కుమార్ మహిళా కన్వీనర్‌గా హిమబిందు, మైనారిటీ కన్వీనర్‌గా ఫామీద ఉపాధ్యాయవాని కన్వీనర్‌గా పురుషోత్తం, సిపిఎస్ కన్వీనర్ వాసు ఉన్నత పాఠశాల కన్వీనర్లుగా, అక్కాం బాబు మునిరాజా, మోహన్ మురళి, చంద్రశేఖర్ నాయర్, నరేంద్ర ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు నాంతుల్లా ఎన్ఆర్ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి రాష్ట్ర కళావేదిక కన్వీనర్ కటారి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

### వస్తు ప్రామాణితలపై వ్యాసరచన పోటీలు


విద్యార్థులకు బహుమతులను అందచేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం,మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం పంచాయతీలో ఉన్న రాజా కుమార స్వామి స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండడ్ విజయవాడ స్టాండ్ క్లబ్ వస్తు ప్రామాణికలతపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, వ్యాసరచన పోటీలను ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు పర్యవేక్షణలో కొత్తపల్లి మిట్ట ఉన్నత పాఠశాల సభ్యులు ధనంజయులు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతి ప్రధాన నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### శాంతిపురంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

శాంతిపురం, మేజర్‌న్యూస్:


ఓటర్ల దినోత్సవ దృశ్యం

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శాంతిపురం మండల కేంద్రంలో గురువారం అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సచివాలయ కేంద్రం ఎదురుగా జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. అనంతరం ఓటరు చైతన్యంలో భాగంగా ఓటు వినియోగించుకునే విధానాన్ని తెలియ జేస్తూ ముగ్గుల పోటీలను నిర్వహించారు. రాళ్ళబూదుగూరులో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఓటు వేసే విధానం పై చైతన్యం కల్పించారు . శాంతిపురం మండల పరిధిలోని మఠం ఉన్నత పాఠశాలలో రెవెన్యూ సిబ్బంది విద్యార్థులతో జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి వక్తృత్వ పోటీల ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిటిబి కౌలేష్, ఏటీఎం గ్రేటా రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూధన్, వీఆర్వోలు వీఆర్ఏలు, ఎలుగు సిబ్బంది , సీ సీలు భాగ్యలక్ష్మి, వెంకట స్వామి, గోపి, రామ చంద్ర, కృష్ణ, యాస్మిన్, సంఘమిత్రలు శంకర్, శ్యామల, దుర్గ, కాంతప్ప, మంగమ్మ, మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు. కాగా మండల పరిధిలోని అన్ని సచివాలయ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రత్యేకతను ప్రజలకు విద్యార్థులకు తెలియజేశారు.

### సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీలు


విధులలో పాల్గొన్న అంగన్వాడీలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**కార్వేటినగరం మండల కార్యాలయావరణలో 42వ రోజుగా కొనసాగిన నిరవధిక సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరిస్తామని హామీతో విరమించిన సమ్మె జీవో రూపంలో ఇవ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్సాహంగా మళ్ళీ తెరుచుకున్న అంగన్వాడి పాఠశాలలు విధులలలో మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్న ఉద్యోగులు అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యార్థులచే మానవహారం


మానవహార దృశ్యం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని గురువారం వెదురుకుప్పం తహసీల్దారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వెదురు కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే మానవహారం చేపట్టారు. విద్యార్థులు, తహసిల్దార్ సిబ్బంది ప్లే కార్డులు చేతపట్టి ఓటు విలువను తెలిసే విధంగా నినాదాలు చేశారు. ఓటు హక్కు ను వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని తహసిల్దార్ లక్ష్మీనారాయణ కోరారు. అనంతరం వెదురుకుప్పం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజనులను సన్మానించి సత్కరించారు. కార్యాలయం ఎదుట రంగులు వేసి ఓటర్ల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.ఉపతహసిల్దారులు జయంత్ కుమార్, కోమల, వీఆర్వో సాంబ, డిఓట వెంకటేష్,సిబ్బంది, విద్యార్థులు,ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

### కులగణనకు సహకరించాలి-డి డి ఓ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్ :** కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలని కొమరగుంట డి డి ఓ కుమార్ అన్నారు. గురువారం కొమరగుంట సచివాలయం పరిధిలోని ఆయన గారి పల్లి లో కుల గణన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డిడిఓ మాట్లాడుతూ తన పరిధిలో 84 శాతం పూర్తయిందని, మిగిలిన 16 శాతం అనుకున్న సమయంలో పూర్తిచేసి అధికారులకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ప్రజలు సర్వేకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలి : గాజుల నాగేశ్వరరావు


మాట్లాడుతున్న గాజుల నాగరాజు

కార్వేటి నగరం, మేజర్‌న్యూస్ :రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యాశాఖలో ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని తద్వారా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు న్యాయంచేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు రాష్ట్ర నేతలు గాజుల నాగేశ్వరరావు, హేమచంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు. కార్వేటి నగరంలో నిమెయిన్ స్కూల్లో గురువారం జరిగిన ఎస్టియు కౌన్సిల్ టీచర్ల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు జీవో 117 ద్వారా ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేయడం అన్యాయమన్నారు.రాష్ట్రంలో నాలుగు వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయన్నారు. విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలన్నారు బదిలీలు పొంది రిలీవర్ లేక చాలా మంది ఉపాధ్యాయులు పాత పాఠశాలల్లోనే కొనసాగుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు రాష్ట్రం లోని 164 ఆదర్శ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో హెడ్ కింద జీతాలు అమలు చేసి పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు గత జులై నుండి వేతన సవరణ కొరకు పిఆర్సి కమిటీ చైర్మన్ గా సీనియర్ ఐఏఎస్ అధికారి మన్మోహన్ సింగ్ ను నియమించి నెలలు గడుస్తున్నా బాధ్యతలు తీసుకోకపోవడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అన్నారు. 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఏపీ.జి.ఎల్.ఐ,ఈఎల్ఎన్ క్యాష్ మెంట్, గ్రాట్యుటీ,పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశ అనంతరం కార్వేటినగరం మండల ఎస్టియు శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎస్టియు జిల్లా, మండల నాయకులు పవన్ కుమార్ రెడ్డి ,కటారి మోహన్, యువరాజునాగేంద్ర రాజు, రంజిత్ కుమార్, ఆటుకూరు చంద్రశేఖర్ కార్తిక్,న్యామతుల్లా ఎన్ ఆర్ ఎస్ యాదవ్, బొబ్బిలి రెడ్డి, వెంకటేష్, పయని పాల్గొన్నారు

## అన్నదానం భక్తులు సేవే మహా పుణ్యఫలం

**దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**


అన్నదాన కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :**పౌర్ణమి పురస్కరించుకొని శ్రీకాళహస్తి పట్టణం భాస్కర్ పేటలో వెలిసి ఉన్న శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని చేపటారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేయగా చాముండేశ్వరి దేవి ఆలయ కమిటీ పులి రామచంద్రయ్య ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చాముండేశ్వరి దేవి దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ను ఘనంగా సత్కరించారు. ఆలయ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించి, పంపిణీ చేశారు. అన్నదానానికి మించిన దానం లేదని ఎల్లవేళలా భక్తులకు చేసే సేవే దైవానుగ్రహానికి పాత్రులు చేసి పుణ్యాన్ని లభించేలా చేస్తుందని దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.పీఎం చంద్ర, ఈశ్వ రయ్య, కనకయ్య, పులి నాగార్జున, ఎం ఈశ్వరయ్య, పోతులూరు, సోము, సురేంద్ర, పసల కుమార్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ కంటే బలమైనది ఓటు

- 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- పోలీసుల చే ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి


పోలీసులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ పరమేశ్వర రెడ్డి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకుని, తమ విలువైన ఓటు బుల్లెట్ కంటే బలమైనదని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా ఎస్పి పి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాల యం లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరు పుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో అర్హులైన ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియో గించుకో వాలని లక్ష్యంతో భారత ప్రభు త్వం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వ హిస్తోం దన్నారు. 18 సం.లు నిండిన యువతలో ఓటరు నమోదు తగ్గుదలకు ప్రతిస్పం దనగా 2011 సం.లో ఎక్కువ మంది యువ తను ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనేలా ప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశంతో అప్పటి భారత ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రారం భించారు. ప్రతి పౌరుడు ఓటుతో మాత్రమే స్థానిక ప్రాంతీయ జాతీయ స్థాయిలో ఎవరు అధికారంలో చేపట్టాలో నిర్ణయిస్తారని, తద్వారా దేశం విధి విధా నాలు, దిశ గమనాన్ని నిర్దేశిస్తాయి. కాలాను గుణంగా జ నాభా అవసరాలు, ఆకాంక్షలు మారుతున్నందున, నవ భారతదేశ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుటకు యువతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని, అర్హత ఉన్న నాయకులను ఎన్నుకొని, దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛ స్వాతంత్ర భావనతో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా భారతదేశ బంగారు భవిష్యత్తు కోసం తమ విలువైన ఓటును వినియోగించుకొని, కుల, మత, జాతి, లింగ, ప్రాంతీయ భేదాలకు అతీతంగా అర్హత ఉన్న నాయకుడిని ఎన్నుకొని భారత దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తాను ప్రతిజ్ఞ చేస్తూ, పోలీస్ అధికారులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ప్రజలు ముఖ్యంగా యువత ఈ ప్రతిజ్ఞను అనుసరించాలని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పరిపాలన వెంకట్రావు, లా అండ్ ఆర్డర్ కులశేఖర్, ఏవో కిషోర్ కుమార్, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య వృత్తి ఎంతో ఉత్తమం

కార్డియోథొరాసిక్ సర్జన్ డా. ఇందు డెగ్లూర్కర్


కార్యక్రమంలో పాల్గొన్న డా. ఇందు డెగ్లూర్కర్ తదితరులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదని, వైద్య విద్య అభ్యసిస్తున్న వారు ఒక్క నిమిషం కూడా వృధా చేయకుండా కేవలం చదువులపైనే దృష్టి పెట్టాలని యూకేకి చెందిన ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డా. ఇందు డెగ్లూర్కర్ అన్నారు. స్విమ్స్ సి.టి.సర్జరీ విభాగం ఆధ్వర్యంలో గురువారం శ్రీపద్మావతి ఆడిటోరియంలో మోటివేషనల్ టాక్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనివర్శిటి హాస్పిటల్ ఆఫ్ వేల్స్, యు.కె. కి చెందిన ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డా. ఇందు డెగ్లూర్కర్ సరిహద్దులు దాటి సంభావ్యతను తిరిగి నిర్వచించడం అనే అంశంపై పవర్ పాయింట్ ద్వారా వివరించారు. వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదని, వైద్య విద్య అభ్యసిస్తున్న వారు ఒక్క నిమిషం కూడా వృధా చేయకుండా కేవలం చదువులపైనే దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ. డా. ఇందు డెగ్లూర్కర్ తను ఇంత పెద్ద అత్యున్నత శిఖరాలను అందుకునేందుకు ఎదుర్కొన్న ఒడిదుడుకులు ముఖ్యంగా ఆడపిల్లలు కేరీర్ పరంగా ఎదగడానికి పడే కష్టాలు, చాలంజీలను ఎలా ఎదుర్కొవాలనే అంశాలపై వైద్య విధ్యార్థులకు వివరించిన ఇందు డెగ్లూర్కర్ కి అభినందనలు తెలియజేశారు. యు.కె. నుండి వచ్చి తను చేసిన సర్జరీల అనుభవాలను మనతో పంచుకోవడం చాలా ఆనందదాయకంగా వుందన్నారు. విలువలు, క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకుని మీపై ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించి వారి నమ్మకాన్ని నిలబెట్టాలని, చదువుకున్న కళాశాలకు మంచి పేరు గుర్తింపు తెచ్చిపెట్టాలన్నారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ ఆర్.వి.కుమార్, అతిథి డా? ఇందు డెగ్లూర్కర్, డా.ముంకుధ్ లను శాలువతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ రిజిస్ట్రార్ డా అపర్ణ ఆర్ బిట్ల, కార్డియాలజి సీనియర్ ప్రొ?డా వనజాక్షమ్మ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. నాగరాజు, న్యూక్లియర్ మెడిసిన్ విభాగాధిపతి డా కళావత్, డా ఎఎ ప్రాణబంధు దాస్, వైద్యులు, వైద్య విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్



అన్నదానం చేస్తున్న టిడిపి శ్రేణులు

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 185వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పేద ప్రజలు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. అన్నా క్యాంటీన్ భోజన వితరణ బెంగళూరు వాస్తవుల శివగంగ బిల్డర్స్ యజమాని లంకపల్లి రవి నాయుడుచే భోజన విస్తరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, శివారెడ్డి మాజీ సర్పంచ్ రవి నాయుడు కార్యదర్శి కిట్టు సుధాకర్ యాదవ్ గజేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యాటక దినోత్సవ వేడుకలు

ఆర్థిక వ్యవస్థలో పర్యాటక ఆదాయం కీలకం : రీజనల్ డైరెక్టర్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** దేశ ఆర్థిక వ్యవస్థలో పర్యాటక శాఖ ద్వారా వచ్చే ఆదాయం కూడా కీలకమేనని పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. గురువారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జాతీయ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతానికి పర్యాటక శాఖ కూడా తగిన తోడ్పాటును అందిస్తోందని, విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తూ పర్యాటక శాఖ ఆదాయాన్ని పెంచుకోవడానికి తగిన కార్యచరణ చేసున్నామని పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ ప్రసాద్ చెప్పారు. పర్యటక దినోత్సవ సందర్భంగా మహతి ఆడిటోరియం నుండి శ్రీపద్మావతీ మహిళా విశ్వ విద్యాలయం వరకు 2 కె రన్ ను జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహిళా వర్సిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గండికోట, మైపాడు బీచ్, లంబసింగి వంటి వివిధ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి ఆర్ కే. రోజా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు. వైస్ ఛాన్సలర్ భారతి మాట్లాడుతూ ఉపాధిని అందించడం, వ్యవస్థాపకతను పెంపొందించడం కోసం పర్యాటక రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. హాస్పిటాలిటీ సెక్టార్‌లో నైపుణ్యం కలిగిన టూరిస్ట్ గైడ్‌లుగా, వాలంటీర్లుగా విద్యార్థులను తీర్చిదిద్దడం చాలా అవసరమన్నారు. ప్రతి కళాశాల, పాఠశాల ఒక ప్రత్యేక టూరిజం క్లబ్‌ను ఏర్పాటు చేసి క్లబ్‌ల పనితీరుపై బాధ్యత వహించేలా ఫ్యాకల్టీ, స్టూడెంట్ కో-ఆర్డినేటర్ లను ప్రోత్సహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి .టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణా ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కంద పుష్కరిలో పౌర్ణమి పూజలు



కార్వేటినగరం, మేజర్‌న్యూస్: కార్వేటిన గరం మేజర్ పంచాయతీ స్కంద పుష్క రిలో పౌర్ణమి సందర్భంగా సాయంత్రం ఐదు గంటల నుంచి 8 గంట వరకు తి రుపతి చెందిన ప్రతాప్ స్వామీజీ గ్రామ స్తులు ఆధ్వర్యంలో గంగా హారతి వైభవ ంగా నిర్వహించారు. పుష్కర్ని సమీపంలో ఉన్న ఆలయాల వద్ద అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. యువరాజు, రోహిత్, పురు షోత్తం రాజు అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు ఏకమైన జగన్మోహన్ రెడ్డిని ఓడించలేరు

చిత్తూరు వైసిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో చీలపల్లి, రాసనపల్లి గ్రామాలలో గడపగడప కార్యక్రమాన్ని ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రతి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలు వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరిని పలకరించి గ్రామ సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ఎలా అమలు అవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య, విద్యుత్ సమస్య, రోడ్డు సమస్యలను ,రెవెన్యూ సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టి పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్ సీఎం కావాలని విజయనందరెడ్డి ఎమ్మెల్యే కావాలని ప్రజలు నినాదాలు చేశారు. గడపగడప కార్యక్రమంలో మహిళలు హారతులు చేపట్టారు. అవ్వ తాతలకు మీ బిడ్డ విజయానందరెడ్డిని ఆశీర్వదించాలని మీ అమూల్య మైన ఓటును ఫ్యాన్ గు ర్తుకే వేసి గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వంతో మీకు మంచి జరిగిందని అను కుంటే మళ్ళీ వైసిపి ప్రభుత్వాని గెలి పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ని యోజకవర్గ వైసిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి, గుడిపాల వైసీపీ మండల అధ్యక్షుడు జనార్ధన్, మండల కన్వీనర్ సాయి, వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని జయప్రదం చేశారు.

## “నేను కచ్చితంగా ఓటు వేస్తాను”

# అంటూ నినదించిన కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

కుప్పం,మేజర్ న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్ల కార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ఓటర్లులను చైతన్య పరిచారు. కళాశాల ఛైర్‌పర్సన్ శాంతానా గరాజ్ మాట్లడుతూ 18 ఏళ్లు నిండిన అర్హులైన విద్యార్థులను గుర్తించి వారి ఓటు నమోదు కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ విభాగం వారు పలు విడతలుగా కళాశాల ప్రాంగణం నిర్వహించామని చెప్తూ విద్యార్థులందరూ ఓటు హక్కును వినియోగించు కుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోది కొత్త ఓటర్లుగా నమోదైన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని కళాశాలలో విద్యార్థులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీ చైర్మేన్ సాగర్ రాజ్ , ప్రిన్సిపాల్ సుదారారా , అధ్యాపకులు మరి యు విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## విద్యుత్ ఛార్జీలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపి.ఎస్పిడిసిఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను సమర్పించిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈ నెల 29వతేదీ నుంచి 31 వరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్‌సి) బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్, ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలోని ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి ఈనెల 29, 30, 31వతేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ ప్రత్యక్ష కార్యక్రమాన్ని వినియోగదారులు, అభ్యంతరదారులు లైవ్ స్ట్రీమింగ్ లింక్ ద్వారా వీక్షించవచ్చని తెలియజేశారు. ఎపిఇఆర్సి చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతరదారులు తమకు సమీపంలోని ఎపిఎస్పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాల నుంచి గానీ, లేదా డివిజనల్ కార్యాలయాల నుంచి గానీ పాల్గొని, టారిఫ్ ప్రతిపాదనలపై సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

## టీడీపీలోకి శ్రీకాళహస్తి మైనారిటీ నాయకులు


తెలుగుదేశంలో చేరుతున్న మైనార్టీ నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ మైనారిటీ నాయకులు తహలిల్, వారి మిత్ర బృందం మోహన్, కద్దిర్, గోపి,శమీర్, హేమంత్, రాజీల్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బొజ్జల సుధీర్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందని గోపాలన్న పాలన మల్లి రావాలని దానికోసం శక్తీవంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బషీర్, దసరాధచారి, చెంచాయ్య నాయుడు, రవీంద్ర రెడ్డి,షాకీర్ అల్లీ, జిలాని బాషా, షఫీ, కాద్దర్, చాన్ బాషా, కరీం, అస్మాత్, మీర్జా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్‌కు అవార్డు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని తుడా ఆఫీస్ పక్కన ఉన్న కచ్చాపి ఆడిటోరియంలో గురువారం కేడర్‌లో 14వ జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎన్నికలు సాధన అవార్డులను పరిగణనలోకి తీసుకున్నందుకు, సాధించిన విజయాలుతో పాటు నామినేషన్లు కోసం ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ వెలగపూడి వారు నామినేట్ చేసిన తిరుపతి జిల్లా నుండి 2023 ఎన్నికలు అధికారులు ఒకరికి మాత్రమే ఏఈఆర్ఓ కమీషనర్‌గా ఎంపికై ఉత్తమ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డును శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ ఏం రమేష్ బాబు ఈ అవార్డు అందుకున్నారు, సందర్భంగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడానికి గల కారణం బిఎల్వోలు సూపర్వైజర్లు కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన కృషి పని రాత్రి పగలు కష్టపడి పనిచేసినందుకు ఈ అవార్డు వచ్చిందని అభిప్రాయపడ్డారు అదే విధంగా శ్రీకాళహస్తి మున్సిపల్ ఆఫీసులో ఏ పని అయినా ఎక్కడ ఇబ్బందులు లేకుండా పని చేసుకుంటూ వెళ్తే నాకే కాదు నా కింద స్థాయి వాళ్లకు అందరికీ కూడా ఇలాంటి అవార్డులు అందుకునే అవకాశం ఉంటాదని ఆశాభావం వ్యక్తం చేశారు, నాకు ఈ అవార్డు వచ్చినందుకు పనిచేసిన నా సబ్ ఆర్డినేటర్ లు అందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ అవార్డు శ్రీకాళహస్తి పట్టణ పుర ప్రజలకి అంకితమని తెలియజేశారు.

## అక్రమ మద్యం ధ్వంసం

**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** బంగారుపాళ్యం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నందు 2020 సంవత్సరం నుండి 2023వ సంవత్సరం వరకు వివిధ సంఘటనలలో పట్టుబడిన కర్ణాటక మద్యం బాటిల్లను చిత్తూరు ఎస్సీబీ కమిషనర్ బాబుసేథ్ శ్రీధర్,సిఐ నాగరాజ రావుల ఆధ్వర్యంలో ధ్వంసం చేయడం జరిగింది.మొత్తం 3743 బాటిల్లను మొత్తం 336 లీటర్లను వూటు వంక హైవే పక్కన ధ్వంసం చేయడం జరిగింది. అదేవిధంగా వివిధ మద్యం కేసులలో పట్టుబడిన ఐదు వాహనాలను కమిషనర్ గారి ఆధ్వర్యంలో వేలం వేయడం జరిగింది.వాహనాలను లక్షా నలభై మూడువేల తొమ్మిది వందల రూపాయలకు వేలం వేయడం జరిగింది.


మద్యం ధ్వంసాన్ని పరిశీలిస్తున్న సిఐ నాగరాజురావు

## మంత్రి రోజా మోసం చేస్తున్నారు...

**- కాణిపాకంలో ప్రమాణానికి రోజా సిద్ధమా..?**
**- కౌన్సిలర్ భువనేశ్వరి సవాల్**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** మున్సిపల్ చైర్మన్ పదవి కోసం మంత్రి రోజాను ఆశ్రయిస్తే తన సోదరుడు కుమారస్వామి రెడ్డి అనుచరుడు సత్య ద్వారా డబ్బులు తీసుకొని నేడు తమకేమీ ఇవ్వలేదని మీడియాకు చెప్పడం మంత్రి రోజాకు తగదని పుత్తూరు మున్సిపాలిటీ 17 వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మీడియా ముందు తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం తమ వద్ద నుండి డబ్బులు తీసుకున్న సత్య మునుపెన్నడూ తమకు తెలియదని, మంత్రి రోజా సోదరుడు కుమారస్వామి పంపితే తమ ఇంటికి వచ్చాడని, ఆ వ్యక్తి నేడు 40 లక్షల రూపాయలు తీసుకున్నది వాస్తవమని మీడియా ప్రతినిధులు ముందు ఒప్పుకున్నారన్నారు. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే పార్టీ ఫిరాయింపుదారులుగా ముద్ర వేయడం సమంజసం కాదని, అప్పులు చేసి పదవి కోసం ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. పదవి కోసం కాకపోతే అప్పు తీసుకువచ్చి ఇంత డబ్బు వ్యక్తిగత అవసరాలకు ఏ షూరిటీ లేకుండా ఎందుకు ఇస్తామన్నారు. పదవి కోసం డబ్బులు తీసుకోలేదని కాణిపాకం వినాయకుని సన్నిధిలో మంత్రి రోజా ప్రమాణం చేయడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రమాణం చేస్తే బేషరతుగా పదవి కోసం ఇచ్చిన డబ్బులను వదిలేసుకుంటానని స్పష్టం చేశారు. వెంటనే తనకు రావలసిన నగదును చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భర్త సుబ్రహ్మణ్యం, చరణ్, రఘువరన్, పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీ రామకృష్ణ తీర్థ ముక్కోటి





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శేషాచల అడవుల్లోని పుణ్య తీర్థాల్లో ఒకటైన శ్రీ రామకృష్ణ తీర్థ ముక్కోటి గురువారం వేడుకగా జరిగింది. ప్రతిఏటా పుష్య మాసంలో పౌర్ణమినాడు శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. శ్రీరామకృష్ణ మహర్షి తపోబలంతో ఈ పుణ్యతీర్థాన్ని సృష్టించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. శ్రీవారి ఆలయం నుంచి అర్చక సిబ్బంది మంత్రోచ్చారణ చేసుకుంటూ ఊరేగింపుగా బయలుదేరి ఉదయం 10 గంటలకు రామకృష్ణ తీర్థానికి చేరుకున్నారు. అక్కడ కొలువై ఉన్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణభగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. రామకృష్ణ తీర్థానికి వెళ్లే భక్తులకు పాపవినాశనం డ్యామ్ వద్ద పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర పొట్లాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. తీర్థం వద్ద టీటీడీ వైద్య విభాగం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి భక్తులకు మందులు పంపిణీ చేశారు. టీటీడీ ఇంజినీరింగ్, అటవీ విభాగాల ఆధ్వర్యంలో మార్గమధ్యంలో పలుచోట్ల భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా నడకమార్గాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కమీషన్ల కోసమే శ్రీపాదం, అచ్యుతం భవనాల నిర్మాణం!

**- టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చినబాబు**



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** శ్రీవారి భక్తులకు ఎంతో ఉపయోగంగా ఉన్న తిరుపతి రైల్వే స్టేషన్ సమీపంలోని రెండు, మూడవ సత్రాలను కూల్చి కమిషన్ కోసం శ్రీపాదం, అచ్యుతం భవనాలను నిర్మించ తలపెట్టారని టిడిపి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకరనారాయణ ఆరోపించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 418 కోట్లతో నూతన భవనాలను నిర్మించడానికి తిరుపతి శాసనసభ్యులు, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇటీవల భూమి పూజ చేశారన్నారు. అయితే కేవలం పాత సత్రాలు నిర్మించి 60 ఏళ్లు మాత్రమే గడిచిందని, ప్రస్తుతం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయ భవనం నిర్మించి దాదాపు 137 సంవత్సరాలు అయిందన్నారు. 137 సంవత్సరాలుగా ఎంతో నాణ్యమైన నిర్మాణంగా ఎస్పి కార్యాలయ భవనం ఉందన్నారు. 60 ఏళ్లు మాత్రమే నిండిన రెండు సత్రాల భవనాలు ప్రమాదమని ఏ నిపుణులు సూచించారో ప్రజలకు చెప్పాలని కరుణాకర్ రెడ్డిని డిమాండ్ చేశారు. టీటీడీ వార్షిక బడ్జెట్లో ఇంజనీరింగ్ శాఖకు 250 కోట్లు మాత్రమే కేటాయించారని, శ్రీపాదం అచ్యుతం నిర్మాణానికి 418 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారన్నారు. మరి బడ్జెట్లో ఇంజనీరింగ్ శాఖకు తక్కువ కేటాయింపు చేసి మిగిలిన నగదు గుత్తేదారుకు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. ఈ శ్రీపాదం, అచ్యుతం నిర్మాణాల వెనుక భారీ కుట్ర దాగి ఉందని, 15 నుంచి 20 శాతం కమిషన్ కోసమే కొద్దిపాటి నిర్మాణం మార్పులు చేసుకుంటే బాగుండే రెండు, మూడు సత్రాలను కూల్చుతున్నారని ఆరోపించారు. తన కుమారుడు ఎన్నికల్లో గెలుపొందడానికి కమిషన్ అవతారం ఎత్తారని అన్నారు. సమాచార హక్కు చట్టం టీటీడీకి వర్తించదని ఇంత పెద్ద స్థాయిలో కుట్ర చేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే కుట్ర గురించి బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, తేజ, సుధాకర్, మధు, మనీ, సాగర్, తిరుమల నాయుడు, కన్నయ్య పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదు

**అమర్నాథ్ రెడ్డిపై మండిపడ్డ రాష్ట్ర కార్యదర్శి నాగరాజ్**

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలంలో మీడియా సమావేశంలో పి.యన్ నాగరాజు మాట్లాడుతూ వి.కోట మండలంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి నిన్న సొంత వై.సి.పి పార్టీ నాయకులే మంత్రి పెద్దిరెడ్డి వాహనాన్ని అడ్డగించారని అది అవాస్తవమని వాస్తవానికి మంత్రిని కలవడానికి అందరూ వచ్చారని పి.యన్ నాగరాజ అన్నారు. బాబు షూ రెడ్డి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో తిరుగుతుంటే ప్రజా ఆదరణ తగ్గిందని అభివృద్ధి చూసి ఓర్వలేక ఇలా నాయకుల పై బురద చల్లడం సమన్వయసం కాదని హెచ్చరించారు.మొన్న తెలంగాణలో పార్టీ పెట్టిన షర్మిల అక్కడ ప్రజల ఆదరణ లేకపోవడంతో ఇటు ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీలో చేరిని జగన్మోహన్ రెడ్డి పై బురద చల్లడం ఇది చంద్రబాబు స్క్రిప్ట్ కాదా గతంలో చంద్రబాబుని విమర్శించిన షర్మిల ఇప్పుడు అన్న జగన్ మోహన్ రెడ్డిని విమర్శించడంతో ప్రజలే షర్మిలకు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు.వై.యస్ షర్మిల మాటలు వినే పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో ఎవరు లేరని మీరు ఎలాంటి దానివని ప్రజలే తెలుసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఓడిపోతుందని చిన్న చిట్కా పార్టీలను కలుపుకొని పోవడం అది తెలుగుదేశం పార్టీకే సాధ్యం జనసేన బిజెపి కాంగ్రెస్ నారాయణ సి.పి.ఐ ఇలాంటి పార్టీలను మీరు కలుపుకోవడమే గాని...మేము చేసిన అభివృద్ధి కార్యక్రమాలే మాకు ప్రజా ఆదరణ ఉందని రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ మీడియా కార్యక్రమంలో వైస్ సర్పంచ్ అక్మల్ పాల్గొన్నారు.



# ఓటు హక్కు వజ్రాయుధం

**- శ్రీకాళహస్తి తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి నేషనల్ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా శివం కల్యాణ మండపంలో యువతతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సుధీర్ రెడ్డితో సెల్ఫీలుకోసం యువతి యువకులు పోటీలు పడ్డారు, ఈ సందర్భంగా యువత అడిగిన ప్రశ్నలకు సుధీర్ రెడ్డి సమాదానాలు, హామీలు ఇచ్చారు. స్కిట్ కాలేజీని తెరిపించి, ప్రతి సంవత్సరం కాంపాస్ డ్రైవ్ ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమలలో 33 శాతం స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పిస్తారు. స్కిల్ డెవలప్మెంట్ పెట్టి యువతలో నైపుణ్యం పెంపొందిస్తారు. యువతకి క్రికెట్ స్టేడియం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు జరుగుతుంది. ఇంకా ఎన్నో ఆలోచనలుతో యువత ని ముందుకు నడిపిస్తాఅని సమావేశంలో హామీ ఇచారు.



సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

# శ్రీవారి సేవలో తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మీడియాతో మాట్లాడుతూ 10 ఏళ్లుగా కష్టాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి వెలుగులోకి తీసుకొచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం 10ఏళ్లు ముందుకు అభివృద్ధి సాగేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అభం శుభం తెలియని బాలుడి ప్రాణాలు బలిగొన్న శ్రీచై తన్య విద్యాసంస్థలుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గురవయ్య డిమాండ్ చేశారు. శ్రీచైతన్య స్కూల్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఎంఎంసీ కండ్రిగకి చెందిన రెండు సంవత్సరాల (హేమాద్రి) బాలుడు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చైతన్య స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఎంఈవో భువనేశ్వరికి వినతిపత్రం అందజేశారు. చైతన్య స్కూల్ వ్యాన్‌కి ఎఫ్‌సి ఉందో లేదో కూడా అనుమానాలు ఉన్నాయని గురవయ్య అన్నారు. వ్యాన్ డ్రైవర్‌తో పాటు పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీచైతన్య విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలుడి కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేయాలని కోరారు. కార్యదర్శి సురేష్, గురు ప్రసాద్, శివ సాయి, వెంకటాద్రి, కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు మీ భద్రత మీ బాధ్యత

**ఎస్‌ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ పురం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు మండలవిద్యాధికారి అరుణాచలం రెడ్డి ,తాసిల్దార్ బెన్ను రాజు ఆధ్వర్యంలో ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ నుండి పుల్లూరు క్రాస్ కూడలి వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఓటు భద్రత మీ బాధ్యత ఓటు మీ హక్కు మీ వాక్కు ఓటు అవినీతి పై వేటు అభివృద్ధికి చోటు చూపుడు వేలుతో తలరాతలను మార్చగలిగే శక్తి ఒక్క ఓటుకు మాత్రమే ఉంది. ఈ ఓటు హక్కును దేశ ప్రజల తలరాతలను మార్చే ఇచ్చిన మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తాసిల్దార్ బెన్ను రాజు అన్నారు జనవరి 25న ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలాధికారులు విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, డిప్యూటీ తాసిల్దార్ లోకనాథపిళ్లై, ఎంఈఓ1 అరుణాచలం ఎంఈఓ 2సబర్మతి ఆర్ ఐ ప్రభాకర్ ఏఎస్ఐ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# యువతకు ఓటు హక్కుపై అవగాహన

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వి వైద్య కళాశాలలో జాతీయ ఓటు దినోత్సవం సందర్భంగా యువతకు ఓటు పై అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సం రాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొంది వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల అన్నింటి కంటే ముఖ్య మైనది ఓటు హక్కుని, ఓటు హక్కు సమాజానికి సంబందించిదని తెలిపారు. ఓటు వల్ల నాకు ఏమీ ఉపయోగం ఉందని అనుకోరాదని, మీరు ఎన్నుకొని ప్రభుత్వం మీ హక్కులను కాపాడే ప్రభుత్వంగా ఉండాలంటే అందరూ ఓటు హక్కును వినియోగించేకోవలన్నారు. కులం, మతం, డబ్బులు చూడకుండా వంద శాతం ఓట్లు వేసినట్లు అయ్యితే అబ్బుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలన్న ముఖ్య ఉద్దేశంతో కేంద్ర ఎన్నికల సంఘం కూడా 18, 19 సంవత్సరాల యువతకు ఓటు హక్కుకు ప్రోత్సహిస్తుదన్నారు. మన దేశం అన్ని దేశాల కంటే ఎంతో అభివృద్ధి సాధించిందని, రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థికంగా అభివృది చెందిన దేశం అవుతుందన్నారు. అనంతరం ఎస్ వి వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులు, పారామెడికల్ విద్యార్థులు, వైద్య కళాశాల వైద్య అధ్యాపకులు, సిబ్బంది తో ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు (అడ్మిన్ ), డాక్టర్ సునీత (అకాడమిక్ ), డాక్టర్ సత్యనారాయణ మూర్తి, డాక్టర్ మెహర్ కుమార్, డాక్టర్ ఫాహిమ్, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ ఏ-ఈఆర్ఓగా డా.జె.అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఉత్తమ ఏఈఆర్వోగా నగర కమిషనర్ డా. జె అరుణ ప్రశంసా పత్రం, మెమెంటో అందుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఏఈఆర్వోగా ప్రశంసా పత్రం, మెమెంటోను కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్ షన్మోహన్ ఐఏఎస్, సీనియర్ సివిల్ జడ్జ్ ఐ.కరుణ కుమార్, జేసీ పి.శ్రీనివాసులు ఐఏఎస్ వారి చేతుల మీదుగా అందుకున్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ-2024 కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. స్వీప్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, వార్డు కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను భాగస్వామ్యం చేస్తూ నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి అవగాహన కల్పించారు. 18,19 సంవత్సరాల యువతను ఓటర్లుగా నమోదు చేయడం కోసం కళాశాల స్థాయిలో ప్రత్యేక అవగాహన, ఓటు నమోదు కార్యక్రమాలను చేపట్టారు. ఫలితంగా 4,149 మంది 18,19 వయస్సుల వారు కొత్త ఓటర్లగా నమోదయ్యారు. మొత్తంగా 12,260 మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమాలపై ఆటోలు, నగరపాలక సంస్థ చెత్త సేకరణ ఆటోలు, పోస్టర్లు, బ్యానర్ల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన విస్తృత ప్రచారం ద్వారా ఫారం-6, 7, 8లు మొత్తం 51,962 వచ్చాయి. ఈ దరఖాస్తులను ఇంటింటి పరిశీలన ద్వారా తనిఖీ చేయించారు. కమిషనర్ స్వయంగా వెళ్లి డోర్ టు డోర్ తనిఖీలు చేపట్టారు. సూపర్వైజర్ అధికారులను, బిఎల్ఓలను సమన్వయం చేసుకొని ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఫలితంగా తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేశారు. ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్ లకు ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



జిల్లా ఉత్తమ ఏఈఆర్ఓగా ఎంపికైన నగర పాలక సంస్థ కమిషనర్ అరుణకు మెమొంటోను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్ షన్మోహన్

# ఓటర్లకు అవగాహన కల్పించడమే జాతీయ ఓటర్ల దినోత్సవం

**గుడ్‌పాల, మేజర్ న్యూస్:** గుడిపాలలో జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి సర్పంచి రజనీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏ గ్రామానికి అయినా రాష్ట్రానికైనా దేశానికైనా మంచి అభివృద్ధి సాధించాలంటే కచ్చితంగా శక్తివంతమైన నాయకుడు ఎంత అవసరం ఆ నాయకుడిని ఎన్నుకోవడానికి మనం బంగారు భవిష్యత్తుకు పునాదులు వెయ్యకలం ప్రజాస్వామ్యానికి భారత దేశంలో ప్రతి పౌరుడికి కుల మత లింగ వర్గ ప్రాంతీయ భేదం లేకుండా ఓటరు వినియోగించే హక్కు ఉంటుంది. సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవడంపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కాబట్టి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా ఓటు హక్కు ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ ఓటింగ్ వ్యవస్థపై యువతరాన్ని ప్రోత్సహించేందుకు మన భారత దేశంలో ప్రతి ఏటా జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 1950 జనవరి 25వ తేదీ ఎలక్షన్ కమిషనర్ పునాది వేశారు. యువ ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు దిశగా 2011 సంవత్సరం జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రకటించారు. ఓటర్లు జాబితాలో పెంచడం ముఖ్య ఉద్దేశం ఒకప్పుడు ఓటర్ అర్హత వయసు 21సంవత్సరాలుగా ఉండేది కానీ 1 988 సంవత్సరం నుండి దీనిని 18 సంవత్సరాలుగా మార్చడం జరిగింది. సాధారణంగా ఒక వ్యక్తి తాను నివసించే ప్రాంతం నుండే ఓటు వేయడానికి అనుమతిస్తూ ఎన్నికల కమిషనర్ ప్రకటన చేశారు. ఒక వ్యక్తి 18 సంవత్సరాలు వయసు నిండగానే భారతదేశ పౌరుడిగా తనగ తాను ఓటరుగా నమోదు చేసుకోవచ్చు అని బాబు రాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజనీకాంత్ మాట్లాడుతూ 2011 జనవరి 25వ తేదీ నుండి జాతీయ ఓటర్ల దినోత్సవం గా గుర్తించడం జరిగింది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగిన భారత కేంద్రమండలి సమావేశంలో ఈ చట్టం అమల్లోకి వచ్చిందని ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లు ఎన్నికల రికార్డులలో పాల్గొనడానికి తక్కువ ఆసక్తి చూపుతున్నారని వారికి చైతన్యం నింపడానికి అడుగులు ముందుకు వేయడమే జాతీయ ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు .యువతులకు అవగాహన కల్పించడం ద్వారా వారు సక్రమంగా దేశాభివృద్ధికి భాగస్వాములు అవుతారని దేశాన్ని విజయపతంలో నడిపించడానికి ముందుకు వస్తారని ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు జనార్ధన్, కన్వీనర్ సాయి, సురేందర్ రెడ్డి, కొత్తపల్లి సాయి, ఉపేంద్ర, సచివాలయాల ఉద్యోగులు, సిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



# భూకబ్జా దారుల నిగ్గు తేలుస్తాం..

– శాశ్వత అఖిలపక్ష కమిటీ హెచ్చరిక....

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో గత ఐదు సంవత్సరాలుగా భూ కబ్జా లు ఎక్కువయ్యాయని, దీనిపై తాము నూతనంగా ఏర్పాటు చేసిన తమ శాశ్వత అఖిలపక్ష కమిటీ పోరాడు తుందదని.. ఈ కబ్జాదారుల నిగ్గు తేల్చి స్థానిక బాధితులకు న్యాయం చేయడానికి ఈ కమిటీని ఏర్పాటు చేశామన ప్రతిపక్ష , వామపక్ష పార్టీలు హెచ్చరించారు.. గురువారం తిరుపతి లో ఓ ప్రైవేటు హెూటల్ నందు ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్య క్రమానికి భూ కబ్జా బాధితులు హాజరవడం గమనార్హం, భూ కబ్జాల వెనుక ఎంతటి వారున్నా వారిని ఎదుర్కొని శిక్షపడేలా చేసేందుకు గవర్నర్ను కూడా కలుస్తామని .. బాధితులకు కమిటీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు కిరణ్ రాయల్, ఊకా విజయ్ కుమార్, భాను ప్రకాష్ రెడ్డి, కోడూరు బాలసుబ్రమణ్యం, ముని సుబ్రహ్మణ్యం, పోన గంటి భాస్కర్, చిన్నబాబు, గట్టు నగేష్, తూపల్లి జనార్దన్, సుబ్రహ్మణ్యం, వాసు, టిడిపి, బిజెపి, జనసేన, సీపీఎం, సిపిఐ, అమ్ ఆద్మీ, రాజు క్షత్రాణి ఐక్యవేదిక అధ్యక్షురాలు శ్రీదేవి, కన్వీనర్ వసంత, ఉప్పలపాటి సంధ్యారాణి, సుజాత, ప్రవీణ.. భూ బాధితులు రుద్రరాజు, సంపూర్ణమ్మ, దొమ్మరాజు లక్ష్మమ్మ, సుమతి, విజయలక్ష్మి, కృష్ణంరాజు తదితరులతోపాటు ఎస్ టి ఆర్ ఎఫ్ రీజనల్ కోఆర్డినేటర్ సుకుమార్ రాజు, గుట్ట నాగరాజు రాయల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం



ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** స్థానిక సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం భాగంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎల్సీపీఎం మాట్లాడుతూ ఒక మనిషి విలువ గురించి తెలియజేసేదే ఓటు హక్కు అని అన్నారు. 18 సంవత్సరాలు నిండినవారు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడి ఆయుధం ఓటు హక్కు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హత గల పౌరులందరూ బాధ్యతగా వినియోగించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసుబ్రహ్మణ్యం రాజు అన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తమ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వ ర్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలన్నారు. తమ ఓటు ద్వారా సమర్ధులైన నేతలను ఎన్నుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం మనుగడ ఓటర్లపై ఆధారపడి ఉందన్నారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో పెనుమూరులో పూర్వవీధిలో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పెనుమూరు బస్టాండ్ కూడలి వద్ద మానవహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ క్షేత్రం రాజనాల బండ టీటీడీ ఆధీనంలోకి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండను టీటీడీ స్వాధీన పరచుకుంది. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో గురువారం నుంచి రాజనాల బండ ఆలయం టిటిడి స్వాధీనంలోకి వెళ్ళింది. శతాబ్దాల చరిత్ర ఉన్న రాజనాల బండ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం కొండపై గల లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు ఇకపై టిటిడి ఆధీనంలో ఉంటాయి. అదేవిధంగా ఆలయానికి సంబంధించిన భూములను సైతం టీటీడీ స్వాధీన పరచుకుంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఏకాంబరం టీటీడీ అధికార సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది : ఎంఈఓ




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి ఎంత విలువలతో కూడినది అని, ఉన్నతమైనది అని చంద్రగిరి ఎంఈఓ లలిత కుమారి పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని హ్యూమన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, హెూమ్ సైన్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ స్థాయి వర్క్ షాప్ ను గురువారం ప్రకాశం భవనంలోని ఎకనామెట్రిక్స్ సెమినార్ హాల్లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో ప్రతి పిల్లవాడిని గమనించాలని, పాఠాలు వినడంలో ఆ శ్రద్ధ వహిస్తున్న విద్యార్థులను మోటివేట్ చేసే విధంగా తయారు చేయాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు నిద్రపోయే ముందు తమ దినచర్య గురించి అవలోకం చేసుకోవడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ గోదాలక్ష్మి మాట్లాడుతూ ప్రాక్ ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020లో దానికి సంబంధించిన అంశాలను గురించి వివరించారు. జాతీయ స్థాయి వర్క్ షాప్ కన్వీనర్ ఆచార్య కే. అనురాధ మాట్లాడుతూ పిల్లలు తడి సిమెంటుతో సమానం లాంటివారని చిన్నప్పటి అంశాలు సిమెంట్ మీద ఏవిధంగా ముద్రలు వేసినట్లు కనిపిస్తాయో జీవితాంతం అలాగే ఉండిపోతాయన్నారు. ఉపాధ్యాయులు పిల్లలను సానుకూల ధోరణిలో ప్రవర్తించే విధంగా తరగతి గదిలో పాఠాలను చెప్పాలన్నారు. ఈ జాతీయ స్థాయి వర్క్ షాప్ ద్వారా ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలు, విద్యార్థుల యొక్క సామర్థ్యాల పరీక్ష పరీక్షల అంశాలను గురించి నేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెూమ్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కే. మంజుల, వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.స్వరూప రాణి, ఆచార్య ఆర్కే అనురాధ, ఆచార్య సుచరిత, నర్సరీ స్కూల్స్ ఉపాధ్యాయులు, కార్వేటినగరం డైట్ విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వికాస్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికాస్ భారత సంకల్పయాత్రతో ప్రతి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఉగ్రణంపల్లి గ్రామంలో సర్పంచ్ మురళి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వికాస్ భారత సంకల్పయాత్ర ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికాస్ భారత్ యాత్ర' విజయంలో మహిళలు, స్వయం సహాయక బృందాల బ్యాంకు రుణాలతో అభివృద్ధి చెందారని తెలిపారు. 10 కోట్ల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో చేరారని, వారికి బ్యాంకుల ద్వారా రూ. 7.5 లక్షల కోట్లు ఇచ్చామని చెప్పారు. "స్వయం సహాయక సంఘాలతో అనుబంధం ఉన్న 2 కోట్ల మంది మహిళలను దేశంలో లక్ష మంది మహిళలుగా ఈ పతకలతో అభివృద్ధి చెందారని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర అనేది ప్రభుత్వ ప్రధాన పథకాల పూర్తి అమలును సాధించే లక్ష్యంతో దేశవ్యాప్త కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం అధికారులు జరుపుకున్నారు. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ బస్టాండ్ నందు మానవహారం ఏర్పాటు చేశారు. సదరు, జాతీయ ఓటర్లు దినోత్సవం ప్రతిజ్ఞను అందరూ బిఎల్వోలు, ఇతర వార్డు సచివాయాల సెక్రటరీలు అందరూ వార్డు వాలంటీర్లు. డిఆర్ డిఎ, డ్వామా, రెవిన్యూ అధికారులు, పంచాయతీ రాజ్ అధికా రులు పాల్గొన్నారు. సదరు కార్యక్రమానికి ఎంపీడీవో, తహశీల్దార్ సేక్టోల్ అధికారులు బిఎల్వోలులు హాజరయ్యారు. పట్టణంలోని అన్ని పోలింగ్ స్టేషన్ నందు జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా ప్రజల చేత. స్కూల్ నందు పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ అధికారులు విద్యార్థులతో చేయించారు. ఇతర శాఖ అధికారులు బిఎల్వోలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### చండీ హెూమం- అలరించిన చప్పట్ల భజన

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండపై గురువారం నిర్వహించిన చండీ హెూమం ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా ఆలయంలో జరిగిన చప్పట్ల భజనలు భక్తులను అలరించాయి పౌర్ణమి పురస్కరించుకొని వేద పండితుల ఆధ్వర్యంలో చండీ హెూమం శాస్త్రోక్తంగా నిర్వహించారు ఉదయాన్నే అమ్మవారికి విశేషాలు అలంకరణ రావించారు అనంతరం ఆవరణంలో పలు కార్యక్రమాలు జరిగాయి. ఈవో చంద్రమౌళి అధికార సిబ్బంది అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటరు చాలా కీలక శక్తి అని ఓటింగ్ ద్వారానే సమర్థవంతమైన ప్రభుత్వాలు ఏర్పడి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతాయని కనుక ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని బాబు రెడ్డి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి మాట్లాడుతూ ఓటరుకి ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిదన్నారు. ఓటరు చిత్తశుద్ధితో దేశ అభివృద్ధి కోసం తన ఓటును బాధ్యతగా వినియోగించాలని ఓటరులకు పిలుపునిచ్చారు. వినూత్నమైన రీతిలో పాఠశాల విద్యార్థులు ఓటరు ఉపయోగించే ఓటు స్వస్తిక్ మార్క్ ఆకారంలో కూర్చుని ప్రజల్లో చైతన్యం రావాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి సచివాలయ ప్రాంగణంలో సీనియర్ ఓటర్లకు సన్మానం చేశారు. విద్యార్థులు గ్రామస్తులచే ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి,వాణిశ్రీ, మాధవన్, ఆంజప్ప, గంగాధర్,రాజేష్ బాబు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటర్లు దినోత్సవం ర్యాలీ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో తాహసిల్దార్ ఎర్రమరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఓటర్లు దినోత్సవం ర్యాలీ, సీనియర్ సిటిజనులకు సత్కారం జరిగింది, అనంతరం కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారికి ఓటర్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో తహసిల్దార్ సుధీర్ రెడ్డి ఎస్‌విఏ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్‌కు భూమి పూజ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గురప్ప నాయుడు కండిగ హరిజ నవాడకు నూతన పైప్‌లైన్ ను భూమి పూజకు శంకు స్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ఆదేశాలు మేరకు పాత పైప్లైన్ పోయిన కారణంగా గురువారం నూతన పైప్ లైన్‌కు భూమిపూజ చేశామన్నారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న నవరత్నాలు ప్రతి ఒక్క పేదవారికి అందుతున్నాయన్నారు. కొంత మంది నాయకులు ఎలక్షన్ ఉంది అనగా ఇప్పుడు వచ్చి ఏదో ఏదో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా మా నాన్నగారు ప్రజలకు అందుబాటులోనే ఉన్నారు. మన గ్రామంలో ఇంకా ఎలాంటి సమస్యలను తప్పక చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవ్ నాయుడు,ఉప సర్పంచ్ సుమతి, రామ నాయుడు, మని, రమణయ్య నాయుడు, ముకుందం, వెంకట్ సుబయ్య, రఘురామయ్య, యేసు, శ్రీనివాసులు, తిరుపాల్, సుబ్రమణ్యం నాయుడు, సుబ్రమణ్యం యాదవ్,దీపక్ రెడ్డి, నాగమణి పాల్గొన్నారు.





## శ్రీవారి సేవలో రాజకీయ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని రాజకీయ ప్రముఖులు దర్శిం చుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో టీచర్ ఎమ్మెల్సీలు చిరంజీవిరావు, రఘువర్మలు శ్రీవారి సేవలో వేర్వేరుగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. కాలిబాటలో తిరు మలకు చేరుకుంటున్న భక్తులకు మరిన్ని ప్రత్యేక ఏర్పాటు చేయాలని సూ చించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యాలు మరింత మెరుగుపడాలన్నారు. ఎమ్మెల్యేలకు వారానికి ఆరు రోజులు, ఎమ్మెల్సీలకు 3 రోజులు ఇవ్వడం సమంజసం కాదని తెలిపారు. అందరిని సమానంగా చూడాలని టీటీడీని డిమాండ్ చేశారు. అన్నదానంలో క్వాలిటీ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల పట్ల ఉపాధ్యాయుల పట్ల ఈ ప్రభుత్వం వివక్ష చూపుతుందని తెలిపారు.రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం గడ్డు కాలం ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేశారు.

**శ్రీవారి సేవలో రాజకీయ సినీ ప్రముఖులు:** తిరుమల శ్రీవారిని పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి ,యాక్టర్ డానియల్ బాలాజీ ,మాజీ ఐజి ప్రభాకర్ రావులు వేరువేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. దర్శనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంలో సత్కరించారు.





## బిజెపిలో చేరిన చదలవాడ సుచరిత

**తిరుపతి, మేజర్ న్యూస్ :**



తిరుపతికి చెందిన విద్యా వేత్త డాక్టర్ చదలవాడ సుచరిత గురువారం వి జయవాడలోని బిజెపి రా ష్ట్ర కార్యాలయంలో భార తీయ జనతా పార్టీలో చే రారు. సుచరితకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గు బాటి పురందేశ్వరి పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి కూడా ఉన్నారు.

## కాణిపాకం గణనాథుని సేవలో పలువురు ప్రముఖులు

**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని చిత్తూరు జిల్లా ఫారెస్ట్ డిఎఫ్ఓ చైతన్యకుమార్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ పిసిసిఎఫ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, నూతనంగా అద్దాల మేడ నిర్మించిన దాత మహేష్ రెడ్డిలు వంటి ప్రముఖులు వేరు వేరుగా గురువారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశురెడ్డి, ఆలయ సూపర్ డెంట్ , కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్, బాబు అర్చకులు,వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు.అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెడపండితులచే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు.శేషవస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఫారెస్ట్ అధికార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వసతులతో..
# ఒకే చోట ప్రభుత్వ భవనాల సముదాయం

: గ్రామ సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, మహిళా స్వయం సహాయక సంఘ భవనం
: ప్రారంభించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
: సీఎం జగన్ పాలనలో.. ప్రజల చెంతకే ప్రభుత్వ కార్యాలయాలు
: తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అధునాతన హంగులతో రామచంద్రపురం మండలం గంగిరెడ్డి పల్లి గ్రామపంచాయతీలో రూపుదిద్దుకున్న ప్రభుత్వ భవనాల సముదాయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రశంసించారు. రామచంద్రపురం మండలం గంగిరెడ్డి పల్లి పంచాయతీలో సచివాలయ భవన ప్రాంగణాన్ని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. రూ.1 కోటి నిధులతో అత్యాధునిక వసతులతో ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయ వ్యవస్థకు సంబంధించిన భవన సముదాయాలను ఇక్కడ నిర్మించారు. ఎకరా స్థలంలో ఆహ్లాదకర వాతావరణంలో సచివాలయ భవనంతో పాటు ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, మహిళా స్వయం సహాయక సంఘ భవనాన్ని తీర్చిదిద్దడం అభినందనీయమని మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.21.80 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రూ.14.00 లక్షలతో మహిళా స్వయం సహాయక సంఘ భవనం,10.00 లక్షలతో అంగన్వాడీ కేంద్రం,2.50 లక్షలతో ఆర్వో ప్లాంట్ 2.00 లక్షలతో యోగా జ్ఞాన మందిరం నిర్మాణం జరిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న లబ్ధిదారుల వివరాలను సచివాలయంలో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఈక్రాప్ ఎలా చేస్తున్నారని ఆర్బీకే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో డాక్టర్, సిబ్బందిని పలకరించి ప్రజలకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఉద్యోగులు, సిబ్బంది ఎంతమంది ఉన్నారని ప్రశ్నించారు. వసతులపై ఆరా తీశారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో మాట్లాడారు.

**సీఎం జగన్ పాలనలో..**

సీఎం జగన్ పాలనలో ప్రజల చెంతకే ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. గతంలో అధికారుల వద్దకు వెళ్లేందుకు ఎంతో వ్యయప్రయాసలకు గురికావాల్సి వచ్చేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా జన్మభూమి కమిటీలు వంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ప్రజల బ్యాంక్ ఖాతాలకే జమ చేస్తున్నట్లు తెలిపారు.



అభివృద్ధిలో చంద్రగిరి నియోజకవర్గం ఆదర్శంగా నిలుస్తోంది వెల్లడించారు. నిర్విఘ్నంగా సంక్షేమ పథకాలు అమలుకు సీఎం జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలకు భోజన ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ బాలు కుమార్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ శ్రీహరి,మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో చిన్న వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి స్రవంతి, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, సర్పంచులు భారతి, గోవర్ధన్ యాదవ్, మురగయ్యా, టెండూల్కర్, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, మునీంద్ర బాబు, కృష్ణవేణి , రాజేష్ డివిజన్ అధ్యక్షులు బాబు యాదవ్, భాస్కర్ రెడ్డి, నాయకులు యశ్వంత్ రెడ్డి, భాస్కర్ రాయల్, శేషాద్రి రెడ్డి, భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

## : తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని, ఓటు హక్కును పొందిన ప్రతి ఓటరు 100% ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురు వారం పాత మున్సిపల్ కార్పొరేషన్ నుంచి తుడా కార్యాలయం వెనక ఉన్న కచ్చపి ఆడిటోరియం వరకు జరిగిన ర్యాలీని కార్పొరేషన్ కమిషనర్ హరిత ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఊపి ప్రారం భించారు. అనంతరం కచ్చాపి ఆడిటోరంలో జరి గిన 14వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల అన్నింటి కంటే ముఖ్య మైనది ఓటు హక్కుని, ఓటు హక్కు స మాజానికి సంబందించిందని తెలిపారు. మీరు ఎన్నుకొనే ప్రభుత్వము మీ హక్కులను కాపాడే ప్రభుత్వంగా ఉండాలంటే అందరూ ఓటు హక్కును వినియోగించు కోవలన్నారు. కులం, మతం, డబ్బు లు చూడకుండా వంద శాతం ఓట్లు వేసినట్లు అ య్యితే అద్భుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవ చ్చున్నారు. ఓటు హక్కు వినియోగంపై జిల్లా యంత్రాంగం అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్, నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి హరిత మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు



ఓటర్‌గా నమోదు చేసుకోవాలని, ఇంకా కూడా ఏవరైన ఓటర్ గా నమోదు చేసుకోకుండా వుంటె వెంటనే ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రచురితమైన ఓటర్ లిస్టులో తమ పేర్లను సరి చూసుకోవాలని, పొరబాటున మీ పేర్లు లేకుం టె వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం కచ్చపి ఆడిటోరియంలో కమిషనర్ హరిత ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు, ఈ.ఆర్.ఓలకు, ఏఈ ఆర్‌ఓలకు, బి.ఎల్.ఓలకు ప్రశంసాపత్రాలను, 18 సంవత్సరాలు నిండి ఓటర్ గా నమోదైన యువ తకు ఓటర్ గుర్తింపు కార్డులను జిల్లా కలెక్టర్, కమి షనర్ పంపిణీ చేశారు. ఐదుగురు వయోవృద్ధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జిఎం చంద్రమౌళి, ఆర్డీఓలు, ఈ.ఆర్.ఓలు నిశాం త్‌రెడ్డి, కిరణ్ కుమార్, చంద్ర ముని, రవిశంకర్ రెడ్డి, శ్రీనివాసులు, అర్బన్ తహశీల్దార్ వెంకటర మణ, డిప్యూటీ తాహసీల్దార్ అశోక్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రామచంద్ర, జానీ భాష, మునిసిపల్ ఆర్వోలు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్ పాల్గొన్నారు.

## వేడుకగా మహా చండీహెూమం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** పౌర్ణమిని పురస్క రించుకొని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆల యంలో గురువారం మహా చండీహెూమం వేడు కగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఆలయం లో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో అర్చకుల మంత్రోచ్ఛరణల నడుమ మహా చండీహెూమం చేపట్టారు. ఉదయం 9 నుంచి ఆరంభమైన అమ్మవారి మహా చండీ హెూమం 11.45 గంటలకు చేపట్టిన పూర్ణాహు



తితో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి అమ్మవా రికి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి కొలిచారు. మహా చండీహెూమంలో పాల్గొన్న భక్తులకు పసుపు, కుం కుమ, గాజులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కట్టా గోపియాదవ్, ఈవో కె.మమత, పాలక మండలి సభ్యులు టి.వెంకటేశ్వరరావు, పి.ధనశేఖర్, ఎన్.భారతి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు కీలక పదవి



**కుప్పం,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్‌ల మేనేజిమెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎంపిక అయిన ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు డా.కంచర్ల శ్రీకాంత్..కు కీలక పదవి దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికలలో నా మీద నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ అసోసియేషన్ నందు 300 పై చిలుకు కాలేజీలు సభ్యత్వం కలిగి ఉన్నాయని తెలిపారు.ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్య ప్రమాణాలు మరియు విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించడం లో సూచనలు సలహాలు అందిస్తోందని మరియు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్య సమస్యల మీద కూడా ప్రభుత్వంతో సమన్వయ కర్తగా అసోసియేషన్ ఉంటుంది అని తెలిపారు.ఈ పదవి ద్వారా తన మీద మరింత బాధ్యత పెరిగిందని, సభ్యుల అందరి సలహాలు సూచనలుతో ఆంధ్ర ప్రదేశ్ నందు ఇంజనీరింగ్ విద్య వృద్ధికి కృషి చేస్తా అని కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.

## నగరంలో ఫిష్ మార్కెట్ ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధి లోమత్సుకారుల కోసం నూతనంగా నిర్మించిన పిష్ మార్కెట్‌ను ఎమ్మెల్సీ భరత్ గురువారం ప్రారంభించారు. సి.ఎం జగన్ మత్సుకారుకులకు ప్రోత్సాహం సంక్షేమం కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన 12 దుకాణాలును మత్సుకారులకు కేటాయించినట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న మత్స్యకారుల ప్రోత్సాహం సంక్షేమ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించబడ్డ చేపల దుకాణాలు ఫిష్ మార్కెట్ 12 దుకాణాలను కుప్పం ఇంచార్జ్ చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ దుకాణాలు ప్రారంభించడం వలన రోడ్డుపైన తోపుడుబండ్లో చేపల వ్యాపారం చేసే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆఫీజ్ ,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, వివిధ హొదాలో ఉన్న నాయకులు అదేవిధంగా మత్స్యకారుల ఉద్యోగులకు, చేపల దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి పెద్దపంజాణి బాలికల వాలీబాల్ జట్టు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్ర పలమనేరు నియోజకవర్గస్థాయి వాలీబాల్ బాలికల విభాగంలో జరిగిన పోటీలలో జిల్లాస్థాయికి పెద్దపంజాణి మండలం కొలత్తూరు పంచాయతీకి చెందిన జట్టు ఎంపికైనట్లు పలమనేరు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా జరిగిన నియోజకవర్గ పోటీలలో పెద్దపంజాణి, గంగవరం జట్లు తలపడగా పెద్దపంజాణి జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అలాగే బాలుర వాలీబాల్ విభాగంలో పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి, వికోట మండలాలకు చెందిన జట్లు పాల్గొనగా గంగవరం మండల జట్టు ప్రథమస్థానంలోనూ, పలమనేరు మండలం ద్వితీయ స్థానంలోనూ, పెద్దపంజాణి మండలం తృతీయ స్థానంలోనూ గెలుపొందినట్లు తెలిపారు. త్వరలోనే గెలుపొందిన జట్లకు నగదు బహుమతి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీలలో రమేష్ బాబు, ఎంపీడీవోలు విద్యాసాగర్, అబ్దుల్ రహీం, పీడీలు సురేష్, అజయ్, శశిప్రకాష్, రమణ, నూరుద్దీన్, శ్రీనివాసులు, అజీమ్, షమీ కుమార్, అన్నదొరై, తులసీరామ్ పాల్గొన్నారు.

## ఓటర్ల దినోత్సవం



చౌడేపల్లి, మేజర్‌న్యూస్: ఓటర్ల జాతీయ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాధవి ఓటు యొక్క ప్రాముఖ్యత వివరించారు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఓటు అనే ఆయుధాన్ని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఉపయోగించి స్వచ్ఛమైన సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు తొలుత స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలో సీనియర్ సిటిజెన్లను ఘనంగా సన్మానించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ బస్టాండ్లో మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి ఉపాధ్యాయులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పరందామ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం దళితవాడలో ఆకస్మికంగా మృతి చెందిన టిడిపి కార్యకర్త పరంధామ(30) భౌతిక కాయంను గురువారం పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళి మోహన్ సందర్శించి నివాళులు అర్పించారు. గత 10 రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గాయ పడి చికిత్స పొందుతూ టిడిపి కార్యకర్త పరంధామ మృతి చెందిన వార్త తెలుసుకున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కలికిరి మురళిమోహన్ ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. పరంధామ కుటుంబంను పరామర్శించారు. చిన్న వయస్సులో పరంధామ మృతి చెందడం చాలా భాధాకరమని డాక్టర్ కలికిరి మురళిమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్, బంగారుపాళ్యం మండల స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయహెూ బీసీ సభ పై మండిపడ్డ వైసిపి నాయకులు



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండల కేంద్రంలోని రాజ వీధిలో గల రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా వారి నివాసంలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ నిర్వహించిన జయహెూ బీసీ సభ పై గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పూతలపట్టు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎక్స్ ఎమ్మెల్యే.డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వారు చేసిన వ్యాఖ్యలపై వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ మాట్లాడుతూ, బుధవారం జరిగిందంట వంటి జయహెూ బిసి సభలో అగ్ర కులాల వారు స్టేజిపై ఉండగా బీసీలకు ఎక్కడ సముచిత స్థానం ఉన్నదని, రాజకీయ పార్టీ లబ్ధికోసం బీసీలను తెలుగుదేశం పార్టీ రెచ్చగొడుతున్నదని ఆయన తెలిపారు. బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా 56 కార్పొరేషన్లు చేసిన ఘనత ప్రస్తుత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి దేనని ఆయన వ్యాఖ్యానించారు. 2024 రాబోయే ఎలక్షన్లో జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే ఎంపీ స్థానాలు మారుస్తున్నారని చెప్పడం ఎంతవరకు సబబని, సొంత నియోజవర్గం చంద్రగిరిలో పోటీ చేయకుండా కుప్పానికి చంద్రబాబు నాయుడు ఎందుకు వెళ్లారని ఇలా ఎత్తిచూపడంలో తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో బీసీలను తమ స్వార్థం కోసం వాడుకొని ఎంతమందినో వదిలేసారని, ప్రపంచంలోనే అతి పెద్ద విగ్రహంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తప్ప గతంలో ఎవరు చేయలేకపోయారని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. గురువారం జరిగిన బీసీ సమావేశాన్ని ఉద్దేశించి కుమార్ రాజా మాట్లాడుతూ, రాబోయే 2024వ సంవత్సరం ఎలక్షన్లో ఓట్లను అడిగే దమ్ము ధైర్యం తెలుగుదేశం పార్టీకి ఉందా అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వంలో బీసీలకు ప్రభుత్వం ఏమి చేయలేదనటానికి నిదర్శనంగా పూతలపట్టు నియోజకవర్గం లోనే రాష్ట్ర కార్పొరేషన్ స్థాయిలో చైర్మన్ పదవి ఒకరికి, డైరెక్టర్ల పదవి ముగ్గురికి రావడం తెలుగుదేశం పార్టీకి కనబడలేదా అని ఆయన ప్రశ్నించారు.వైఎస్ఆర్సిపి పార్టీలో టికెట్టు ఎవరికి ఇవ్వాలనేది మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలుసునని, ఈ విషయాన్ని టిడిపి అభ్యర్థి మురళీమోహన్ మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన ప్రశ్నించారు. ఇంతవరకు పార్టీ అభ్యర్థులను ఖరారు చేయకుండా తర్జనభర్జన పడుతున్న మీ పార్టీ గురించి ఆలోచించుకోవాలని, వైయస్సార్ సిపి పార్టీలో పూతలపట్టు నియోజకవర్గం లో రెండవసారి ఎమ్మెల్యేగా సునీల్‌కు అవకాశం ఇవ్వడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని, తిరిగి పూతలపట్టులో వైసీపీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ నారే సోమశేఖర్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు, జిల్లా యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర,మండలంలోని ఎంపీటీసీలు హేమచంద్ర, హరి, సర్పంచులు కావలి శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం,జిల్లా నాయకులు రఘుపతి రాజు, బీసీ నాయకులు బోడబండ్ల గిరి, పాలమాకులపల్లి సోమశేఖర్, టేకుమంద ప్రకాష్,మండలదళిత సమైక్య అధ్యక్షులు శేఖర్, తదితర బిసి నాయకులు, బీసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 28 న జీ తెలుగులో డాన్స్ రియాలిటీ షో సూపర్ జోడి ప్రారంభం

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** జీ తెలుగు టెలివిజన్‌లో ఈనెల 28వ తేదీన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న బాలకృష్ణ నటించిన భగవంతు కేసరి సినిమా ప్రదర్శన ఆదివారం సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రదర్శించనున్నట్లు జీ తెలుగు కంపెనీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. గురువారం తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సినిమానే కాకుండా తెలుగు ప్రేక్షకులను బుల్లితెర వెండితెరపై అలరిస్తున్న తారాలు తమ జోడిలతో కలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడి వేదికను అందిస్తోందని చెప్పారు. ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు సూపర్ జోడి ప్రీమియర్ షో జీ తెలుగు టెలివిజన్లో మాత్రమే ప్రదర్శించనున్నట్టు చెప్పారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్యఅతిథిగా ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని ఈ షోకి న్యాయ నిర్ణేతలుగా సినీనటి మీనా కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ హీరోహిన్ దేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నట్టు చెప్పారు. బనావో భేటీకో షేర్ కాంటెస్ట్ నిర్వహించనుందని, ఆ పోటీలో విజేతలుగా నిలిచిన వారికి సర్ప్రైజ్ కానుకలు పొందుతారని భగవంతు కేసరి సినిమా తప్పక చూసి మీరు కూడా ఈ పోటీలలో పాల్గొనవచ్చునని ప్రసాద్ తెలిపారు.

## ఎలక్ట్రీషియన్ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు హరీష్ పిలుపు**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రైవేటు ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27 శనివారం ఉదయం 10 గంటలకు బైరాగిపట్టెడలోని గందమనేని శివయ్య భవన్లో నిర్వహించే ఎలక్ట్రిషియన్ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బీసీ. హరీష్ పిలుపు నిచ్చారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. థామస్ ఎడిషన్ బల్బును ఆవిష్కరించిన రోజును ప్రతి ఏటా ఎలక్ట్రిషియన్ దినోత్సవంగా ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇందులో భాగంగా చేపట్టే ఎలక్ట్రిషియన్ దినోత్సవం రోజున ఎలక్ట్రికల్ కంపెనీ స్టాల్స్ ఏర్పాటు, కొత్త ఎలక్ట్రిషియన్ల పరిచయ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఎలక్ట్రిషియన్లు, పంబ్లింగ్ వర్కర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆ అసోసియేషన్ నగర అధ్యక్షుడు యు.మురగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు జేపీ.శేషాద్రి, కార్యదర్శి జీఎస్. రామచంద్ర, కోశాధికారి పి.నీలకంతం, సి.గోపాల్, ఎస్.ఆనంద్, ఎస్.ఖాదర్ సాహెబ్, ఎం. మురళి పాల్గొన్నారు.



## ప్రాణయామం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

**- స్విమ్స్ డా. ఆర్.వి.కుమార్**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఒక యోగి తమ శక్తిని పెంచు కోవడానికి ప్రాణాయామం వంటి పద్ధతు లను ఉపయోగించవచ్చునని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని స్విమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్ తెలిపారు. శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ నందు వేదం అనుబంధ సాహిత్యంలో ఊహించిన విధంగా ప్రాణ ప్రాముఖ్యత అనే అంశం పై గురువారం స్విమ్స్ శ్రీపద్మావతి ఆడిటోరియంలో అతిధి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డా.ఎ.వెంకట రాధే శ్యామ్ విచ్చేసి మాట్లాడారు... ప్రాణ అనేది ఒక పురాతన భావన ఉపనిషత్తుల వంటి అనేక హిందూ గ్రంథాలలో సూచించిందని, ప్రాణ ఆత్మ నుండి ఉద్భవించిందని గ్రంథాలు చెబుతున్నాయన్నారు. ప్రాణ అంటే కదలిక ఊపరి పీల్చుకోవడమని అర్థంఅని, ప్రాణధార లేదా ప్రాణ శక్తి ఎల్లప్పుడూ డైనమిక్ అనే ఆలోచనను సూచిస్తుందన్నారు. మానవ శరీరంలో నాడులుగా పిలువబడే శక్తి మార్గాల ద్వారా ప్రాణం ప్రవహిస్తుంది. వేల నాడులు ఉన్నాయని చెప్పబడిందిఅని తెలిపారు. వాటిలో మూడు ప్రధానమైనవి ఇడా, పింగళ, సుషుమ్నా ఇవి కుండలిని మేల్కొల్పి ప్రాణం శ్వాస ద్వారా శరీరంలోకి బయటికి ప్రవహిస్తుందని తెలిపారు. కొంతమంది ఆత్మహత్యను చేసుకునే వారు తీవ్రమైన ఒత్తిడి, మానసికంగా కృంగి 50 శాతం వరకు తమకు తాము హాని చేసుకోవడం కూడా కనిపిస్తుంది. ఒక్కసారి ప్రాణం పోయిన తరువాత తిరిగి రాదని ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోకూడదని విద్యార్థినికు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. స్విమ్స్ డైరెక్టర్ డాఎం ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ... ప్రాణ అనేది సంస్కృతం పదం నుండి ఉద్భవించిందని, భారతీయ వైద్యం, యుద్ధ కళలలో ఈ పదం సూర్యుడి నుంచి వచ్చి విశ్వంలోని మూలకాలను కలుపుతుందని, విశ్వసించే విశ్వశక్తిని సూచిస్తుందన్నారు. ప్రాణం అనేది విశ్వంలో వ్యక్తమయ్యే మొత్తం శక్తి. ప్రాణ శక్తి ప్రాణం వేదాలలో స్పష్టంగా చెప్పబడిందని, అందువల్ల ప్రాణం ఉన్నంత వరకు యోగ, వ్యాయామం చేస్తూ ఎలాంటి తొందర పాటు చర్యలు తీసుకోకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ రిజిస్టర్ డా. అపర్ణ ఆర్ బిట్ల, డాక్టర్ వనజాక్షిమ్మ, ప్రిన్సిపాల్ డా మాధవి, జి. కామేశ్వరి, స్విమ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.